సీసీసీనస్పూర్ : పీహెచ్‌సీలో పరిసరాలను శుభ్రం చేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో సుబ్బారాయుడు, సిబ్బంది

లక్షెట్టిపేట : దవాఖానలో పరిసరాలను శుభ్రం చేస్తున్న దవాఖాన సిబ్బంది

పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

జన్నారం : కవ్వాల్ అడవిలో చెత్తను తొలగిస్తున్న అటవీ శాఖ సిబ్బంది, విద్యార్థులు

- స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 1: పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని మంచిర్యాల డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు పేర్కొన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం నస్పూర్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆవరణలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి డీఎంఅండ్‌హెచ్‌వో సుబ్బారాయుడు, నస్పూర్ మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేశ్, సిబ్బంది పీహెచ్‌సీ ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయద్దని సూచించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు ఇంటి పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. తాము ఎంత శుభ్రత పాటిస్తామో.. అంత ఆరోగ్యంగా ఉంటామని, ప్రతి ఒక్కరూ శుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు నీరజ, అనిత, సమత, శివప్రతాప్, ప్రశాంతి, బుక్క వెంకటేశ్వర్, ఆశ కార్యకర్తలు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

హాజీపూర్ : రోడ్లను శుభ్రం చేస్తున్న అధికారులు, సర్పంచ్‌లు

మంచిర్యాల టౌన్ : చెత్తకుప్పలపై బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న కౌన్సిలర్ బోరిగం శ్రీనివాస్

జన్నారంలో..

జన్నారం, అక్టోబర్ 1 : స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల ముగింపు సందర్భంగా మండల కేంద్రంలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్‌డ్ అడవుల్లో ఎఫ్‌డీవో మాధవరావు ఆధ్వర్యంలో జన్నారం రేంజ్ పరిధిలోని గేట్ నంబర్ 1 నుంచి ప్రధాన రహదారి పక్కన గల రోడ్డుకు ఇరువైపులా ప్లాస్టిక్ కవర్లు, చెత్త, పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీవో మాధవరావు మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే నష్టాలను వివరించారు. పరిసరాల శుభ్రతతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జన్నారం రేంజ్ ఆఫీసర్ హహిసొద్దీన్, డివిజన్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట, అక్టోబర్ 1: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ శ్రీనివాస్ సూచించారు. స్థానిక ప్రభుత్వ దవాఖానలో ఆదివారం సిబ్బందితో కలిసి స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. దవాఖాన చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించి చెత్తను శుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాధులు రాకుండా ఉండాలంటే ఇంటి పరిసరాల్లోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శేఖర్, సురేశ్, పవిత్ర హెడ్ నర్సులు శ్రీదేవి, సంగీత, మంజుకుమారి, దవాఖాన సిబ్బంది బుద్ధే సత్యం, కిషన్, విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్ మండలంలో..

హాజీపూర్, అక్టోబర్ 1: హాజీపూర్ మండల కేంద్రంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. రోడ్లకు ఇరువైపులా చెత్తా చెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం ఎంపీడీవో అబ్దుల్‌హై ఆధ్వర్యంలో పరిసరాల శుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ జాడి సత్యం, కార్యాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంసీహెచ్‌లో ..

మంచిర్యాల ఏసీసీ, అక్టోబర్ 1 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్ద మంచిర్యాల సఖీ కేంద్ర నిర్వాహకుల ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రం ఆవరణలో చెత్తా చెదారం, ప్లాస్టిక్ కవర్లను సఖీ కేంద్రం నిర్వాహకులు ఏరివేశారు. ఈ సందర్భంగా సఖీ కేంద్రం నిర్వాహకులు శ్రీలత మాట్లాడుతూ అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సలహాదారు సుంకరి శైలజ, సోషల్ కౌన్సిలర్ జ్యోతి, విజయ, సిబ్బంది సుమలత, భారతి, శ్రీకాంత్, డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో..

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 1 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత కోసం గంట పాటు ఆదివారం శ్రమదానం చేశారు. వలంటీర్లు కళాశాల పరిసరాలు, వీధులను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డీ సుమతి, వైస్ ప్రిన్సిపాల్ కే శివలీల, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ వీ స్వప్న, యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ ఎం జ్యోతి, సభ్యులు టీ రమాదేవి, ఏ భాగ్యలక్ష్మి, వీ దివ్య, కే అంజలి తదితరులు పాల్గొన్నారు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు స్వచ్ఛ హీ సేవా కార్యక్రమంలో భాగంగా బస్టాండు మొత్తం ఊడ్చి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీ ప్రిన్సిపాల్ జే ప్రసాద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల పట్టణంలో..

మంచిర్యాల టౌన్, అక్టోబర్ 1: మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు అశోక్‌రోడ్‌లో ఆ వార్డు కౌన్సిలర్ బోరిగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. వార్డులో రోడ్ల పక్కన పోయిన చెత్తా చెదారాన్ని తొలగించారు. దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్‌తో పాటు ఇతర క్రిమిసంహారక మందులను పిచికారీ చేశారు. మున్సిపాలిటీ పారిశుధ్య వాహనంలో చెత్తను వేసి డంప్ యార్డుకు తరలించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో వెలువడిన చెత్తా చెదారాన్ని మున్సిపల్ పారిశుధ్య వాహనానికి అప్పగించాలని కౌన్సిలర్ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ వెంకన్న, వార్డు అధ్యక్షుడు బ్రహ్మం, రగాల గోపి, చిక్కాల నరేశ్, జవాన్ భానుచందర్, గంప వాసవి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల ఏసీసీ : స్వచ్ఛతా హీ సేవలో పాల్గొన్న సఖీ కేంద్రం నిర్వాహకులు

మంచిర్యాల అర్బన్ : ఆర్టీసీ బస్టాండ్‌లో ఊడుస్తున్న కేవీ విద్యార్థులు

బీఆర్ఎస్‌లో నాయీ బ్రాహ్మణుల చేరిక

పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్

జన్నారం, అక్టోబర్ 1 : మండలంలోని నాయీ బ్రాహ్మణ సంఘానికి చెందిన 14 మంది సభ్యులు ఆదివారం ఖానాపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి బీఆఎస్‌లోని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ఫజల్‌ఖాన్, నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు గొల్లపెల్లి రమణ, కస్తూరి నరేందర్, కస్తూరి నాగేందర్, మర్రిపెల్లి శేఖర్, నవీన్, రాజన్న, సత్యం, లచ్చన్న, అంజన్న ఉన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామీణ రోడ్లకు మహర్దశ

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

దండేపల్లి, అక్టోబర్ 1: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ రోడ్లకు మహర్దశ వచ్చిందని మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్ అన్నారు. దండేపల్లి మండలంలోని గూడెం గ్రామంలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు మంజూరు చేసిన డీఎంఎఫ్‌టీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. వాడవాడకూ సీసీ, బీటీ రోడ్లు నిర్మించి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తోట రాజయ్య, కానగంటి తిరుపతి, మధు, బిల్లకూరి రమేశ్, చింతం తిరుపతి, దమ్మ సునీల్‌కుమార్, రాజశేఖర్, లచ్చయ్య, కుమార్, మల్లేశ్, తదితరులున్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

కుట్టు మిషన్లను అందజేస్తున్న రామ్మూర్తి

లక్షెట్టిపేట, అక్టోబర్ 1: పట్టణంలోని ఆంధ్రబోర్ ఏరియాలో రెండు నిరుపేద కుటుంబాల మహిళలకు ఉపాధి నిమిత్తం శ్రీశివ సాయిగణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పాటిబండ్ల శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ సేవ చేయడంలో తృప్తి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భావాలను పెంపొందించుకోవాలని ఇతరులకు సహాయ పడినప్పుడే పేదరికం తొలగిపోతుందన్నారు. అనంతరం పోతపల్లికి చెందిన తిరుమల, లక్షెట్టిపేట పట్టణానికి చెందిన మాలతి అనే ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు నార్ల సుమతి, గూడూరి వినోద్, వినాయక్ రావు, పెట్టెం తిరుపతి, అక్కెనపల్లి రవీందర్, పాలకుర్తి శ్రీనివాస్, బజాజ్ శ్రీనివాస్, జైన శ్రీనివాస్, పాటిబండ్ల ప్రసన్న, మంజుల, బొలిశెట్టి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గాదేవి ఆలయంలో భక్తుల సందడి

రెబ్బెన, అక్టోబర్ 1: మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో కొలువైన కనకదుర్గాదేవి, స్వయంభూ మహంకాళి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి, పుట్టు వెంట్రుకలు, నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారి దర్శనం కొసం వచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకుడు దేవర వినోద్ తీర్థ ప్రసాదాలు అందించి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మోడెం తిరుపతి గౌడ్, భక్తులు రాజేశ్, శ్రీధర్, అంజన్న, సురేశ్‌తో పాటు పలువురు ఉన్నారు.